ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, మే 17, 2026



## ఎంపీ వల్లభనేని బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాభూమి చీఫ్ ఎడిటర్,బ్యూరో చీఫ్



**పత్రిక ఎదుగుదలకు, సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం అందిస్తా ఎంపీ బాలశౌరి**

**ఆన్‌లైన్ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన ప్రజాభూమి ఎడిటర్ అంకిరెడ్డిపల్లి రామ్మోహన్ రెడ్డి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ప్రజా భూమి తెలుగు దినపత్రిక బృందం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) వల్లభనేని బాలశౌ రిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రజా భూ మి పత్రిక చీఫ్ ఎడిటర్ అక్కిరెడ్డిపల్లి రామ్మో హన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కృ ష్ణాజిల్లా ప్రజాభూమి బ్యూరో చీఫ్ అనంత సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పత్రికకు సంబం ధించిన పలు ఆన్‌లైన్ సాంకేతిక సమస్యలను ఎడిటర్ రామ్మోహ న్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. పత్రిక నిర్వహణలో ఎదురవుతున్న చిన్న చిన్న అడ్డంకులను, సాంకేతిక ఇబ్బందులను ఎంపీ బాలశౌరి ఎంతో ఓర్పుతో, నిదానంగా అడిగి తెలుసుకున్నారు.పూర్తి సహ కారం ఉం టుంది ఎంపీ బాలశౌరిపత్రికకు ఎదురవుతున్న ఆన్‌లైన్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సంద ర్భంగా ఎంపీ హామీ ఇచ్చారు. సమాజంలో పత్రి కల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజాభూమి పత్రిక మరింతగా ఎదగాలని ఆయన ఆకాం క్షించారు. పత్రిక అభ్యు న్నతికి, భవిష్యత్ ఎదుగుదలకు తన వైపు నుంచి ఎల్ల ప్పుడూ అండగా ఉంటానని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. తమ సమస్యలను సానుకూలంగా విని, సహకరిస్తామని హామీ ఇచ్చి నందుకు ఎంపీ బాలశౌరికి ప్రజాభూమి పత్రిక బృందం ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేసింది.



## ఇంధనాల వినియోగంలో పొదుపు పాటించాలి : మంత్రి కొల్లు రవీంద్ర

**మధ్య పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా ప్రజలు సహకరించాలి**

**ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి సైకిల్‌పై బస్ స్టేషన్‌కు వెళ్లిన మంత్రి**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మధ్య పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితుల ప్రభావం భారత్‌పై పడకుండా ఉండేందుకు ప్రజలందరూ పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్, విద్యుత్ వంటి ఇంధనాల వినియోగంలో పొదుపు పాటించాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విజ్ఞప్తి చేశారు.శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (APSRTC) చైర్మన్ కొనకళ్ళ నారా య ణరావుతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర సైకిల్‌పై ప్రయాణించి మచిలీపట్నం బస్ స్టేషన్‌ను సందర్శించారు. ప్రయాణికులతో ముఖాముఖి అవగాహనబస్ స్టేషన్‌లో ఉన్న మహిళా ప్రయాణికులతో మంత్రి ముఖాముఖి మాట్లాడారు. ఇంధన పొదుపు అవశ్యకతను వారికి వివరించారు. ఇళ్లలో వంట కోసం ఎల్పీజీ గ్యాస్ లేదా విద్యుత్ స్టౌవ్‌లను ఏ విధంగా పొదుపుగా వాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు.మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య సూచనలుప్రజా రవాణాను వాడండి: వ్యక్తిగత వాహ నాల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు బస్సులు, రైళ్లు వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఉపయోగించాలి.సౌర శక్తి వైపు అడుగులు: గృహావసరాల కోసం సౌర శక్తి (సోలార్ ఎనర్జీ) వినియో గాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా సాంప్రదాయ ఇంధనాలపై భారం తగ్గుతుంది.ఈ-వాహనాలు, సైకిళ్లు: రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలు నిత్య జీవితంలో సైకిళ్లు, విద్యుత్ వాహనా లను (EVs) ఎక్కువగా వినియోగించాలి.అంతర్జాతీయ మార్కెట్లో అంతరాయాలు: మధ్య పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు, ఎల్ఎన్జీ (లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్) సరఫరాలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన పొదుపును ప్రతి కుటుంబం ఒక బాధ్యతగా తీసుకుంటే దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుం దని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించిన వారమవుతామని మంత్రి పేర్కొన్నారు.మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణి కుమార్, కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, తలారి సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాభూమి పెడన



కోట్లాది రూపాయలు ఖర్చు చేసి... నిర్మించిన రహదారులు... మట్టి తవ్వకాలవల్ల... రహదారులు... ధ్వంసం అవుతున్నాయని.... దీనికి ఎవరు... బాధ్యులు అంటూ.. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈరోజు ఉదయంకృత్తివెన్ను మండలం మునిపెడలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ మట్టి తోలకాలను అడ్డుకొని.. తమ నిరసనను వ్యక్తం చేశారు.

## రోడ్లను గుల్ల చేస్తున్న మట్టి మాఫియా.. చూస్తూ ఊరుకుంటారా

**కృత్తివెన్ను మండలం మునిపెడలో అక్రమ రవాణాను అడ్డుకున్న వైసీపీ నాయకులు**

**కోట్లాది రూపాయల ప్రజాధనం బుగ్గిపాలు.. పాలకులు సమాధానం చెప్పాలి జెడ్పీటీసీ మైలా రత్నకుమారి డిమాండ్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పెడన నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. నిబంధనలకు విరు ద్ధంగా, అక్రమంగా తరలిస్తున్న మట్టి వాహనాల వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు అట్ట ముక్కల్లా విరిగిపోతున్నాయి. శనివారం కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో ఈ అక్రమ మట్టి తోలకాలను స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌండప్ చేసి, వాహనాలను అడ్డుకున్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఈ మాఫి యా వెనుక ఎవరి హస్తం ఉందంటూ నిలదీస్తూ అక్కడే బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.రహదారుల ధ్వంసానికి బాధ్యులెవరు?గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం, రవాణా మెరుగుపరచడం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన రోడ్లు.. ఈ భారీ మట్టి టిప్పర్ల ధాటికి ధ్వంస మైపోతున్నాయని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతలమయంగా మారుతున్న ఈ రహదారులపై ప్రయాణించలేక సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని, ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు పాలకులను ప్రశ్నించారు.రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ మట్టి మాఫియా ఆగడాల నుండి నియోజకవర్గాన్ని, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పాలకులు, అధికారులు తక్షణమే స్పం దించి ఈ అక్రమ తవ్వకాలను, రవాణాను అరికట్టాలి అని కృత్తివెన్ను జడ్పీటీసీ మైల రత్నకుమారి తెలిపారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలిఅధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే మట్టి మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతోందని స్థానిక నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత మైనింగ్ మరియు పోలీస్ శాఖ అధికారులు స్పందించి మునిపెడతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ తోలకాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో .కే.గరుడ ప్రసాద్ యుపిపి, పిన్నింటి మహేష్ మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ వి.వెంకట రాజు ,మాజీ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కే.బాపూజీ మాజీ సర్పంచ్,ప్రభుజీ మాజీ సర్పంచ్, కే.వాసు, పట్టపు. శ్రీనివాసురావు, పుప్పల. శ్రీనివాసురావు, పెద్ది.శ్రీను, కే.నాగరాజు, ఉమ మహేశ్వరవు, దుర్గరావు మరియు మండల, గ్రామ స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాను స్వచ్ఛ కృష్ణాగా తీర్చిదిద్దుదాం : కలెక్టర్ డీకే బాలాజీ పిలుపు

**అవనిగడ్డలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..**

**స్వయంగా చెత్తను తొలగించిన కలెక్టర్**

**3 రోజుల్లో 'బ్లాక్ స్పాట్' కాస్తా గ్రీన్ స్పాట్ అవ్వాలి ..అధికారులకు ఆదేశం**





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని, తద్వారా మన జిల్లాను స్వచ్ఛ కృష్ణాజిల్లాగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం అవనిగడ్డ నియోజకవర్గ కేంద్రంలోని తపాలా కార్యాలయం వీధిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. గత కొంతకాలంగా అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాలను రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, డిపిఓ ధనలక్ష్మి, జడ్పీ సీఈఓ అరుణ, ఎల్ఐసి మేనేజర్ హరిప్రసాద్ లతో కలిసి కలెక్టర్ స్వయంగా తొలగించారు.బ్లాక్ స్పాట్ టు గ్రీన్ స్పాట్ నిరంతరం చెత్త పేరుకుపోయే ఆ ప్రాంతాన్ని 'బ్లాక్ స్పాట్'గా గుర్తించి, మూడు రోజుల్లోగా ఎర్రమట్టితో చదును చేసి, బల్లలు, మొక్కలు ఏర్పాటు చేసి రంగులు వేసి సుందరమైన 'గ్రీన్ స్పాట్'గా మార్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిసిటివి నిఘా: ఇకపై అక్కడ ఎవరూ చెత్త వేయకుండా ఉదయం నుంచి కాపలా కాయాలని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి చెత్త వేసే వారిని గమనించి హెచ్చరించాలని ఎల్ఐసి మేనేజర్‌కు సూచిం చారు. స్పందించిన కలెక్టర్ – మురుగునీటి వ్యవస్థకు ఆదేశం: వీధిలో పర్యటిస్తూ పారిశుధ్య పనులపై స్థానికులను విచారించిన కలెక్టర్, తమకు మురుగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామన్న గ్రామస్తుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించారు. అంచనాలు రూపొందించి పంపా లని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగత్‌ను ఆదేశిం చారు. స్వచ్ఛ రథం – పాత పుస్తకాలిస్తే కందిపప్పు: స్వచ్ఛ రథం ద్వారా ప్రజల నుండి పాత పుస్తకాలు, సామాగ్రిని సేకరించి వారికి కంది పప్పును కలెక్టర్ పంపిణీ చేశారు. ఇంట్లో చెత్తను ఇచ్చి విలువైన సరుకులను పొందాలని కోరారు. మార్పుకు నాంది - గుడ్డ బ్యానర్: ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో ప్రజలతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వాడకూడదనే సంకల్పంతో ఈసారి ప్రత్యేకంగా గుడ్డతో తయారుచేసిన బ్యానర్‌ను వినియోగించడం విశేషం.కలెక్టర్ పిలుపు: "ఈ రెండు చిన్న మార్పులు చేయండి""ఈ నెల 'ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్' అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టాం. పూర్వంలాగా ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లేట ప్పుడు చేతితో గుడ్డ సంచి తీసుకెళ్లాలి. హోటల్‌కు వెళ్తే ఆహార పార్సల్ కోసం ఇళ్ల నుంచే స్టీల్ గిన్నెలు తీసుకెళ్లాలి. ఈ రెండు చిన్న సంకల్పాల వల్ల ప్లాస్టిక్ పెద్ద మొత్తంలో తగ్గుతుంది. అలాగే ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలి. ఇంటి వ్యర్థాలతో చిన్న గొయ్యి తీసి ఎరువు తయారు చేసుకోవాలి."— డీకే బాలాజీ, జిల్లా కలెక్టర్చెత్త నుండి సంపద కేంద్రం పరిశీలన అనంతరం కలెక్టర్, ఆధునికరించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ బేలింగ్ యంత్రాన్ని, ష్రెడ్డర్లను పరిశీలించారు. యంత్రాల పనితీరును నిర్వాహకుడు కోరాడ రాజును అడిగి తెలుసుకున్నారు. కిలో పది రూపాయల చొప్పున విక్రయించే వర్మి కంపోస్ట్ ప్రదర్శనశాలను తిలకించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటి, స్వచ్ఛ రథం గోడపత్రాలను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు చేతి సంచులను పంపిణీ చేశారు.ఎల్ఐసి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన కలెక్టర్, గ్రామస్తుల కోరిక మేరకు సమీపంలోని చెరువును పరిశీలించి, అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారు. హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ!కార్యక్రమం ముగింపులో కలెక్టర్ అవనిగడ్డ డీఎస్పీ అభిషేక్, సీఐ యువకుమార్, పోలీసు సిబ్బంది మరియు ప్రజలతో కలిసి హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శిరస్త్రానం (హెల్మెట్) ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు.ఈ బృహత్తర కార్యక్రమంలో తహసిల్దారు శ్రీనివాసులు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, డిఆర్డిఎ పీఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ తో భవిష్యత్ తరాలకు తీరని నష్టం : మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర.. సైకిళ్లపై వచ్చి ఇంధన పొదుపు చాటిన మంత్రి, జేసీ**

**ఉత్పత్తి స్థాయిలోనే ప్లాస్టిక్‌ను నియంత్రించాలి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్ తరాలకు తీవ్రమైన నష్టం కలుగుతుందని, దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి, మన దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించడం మనందరి ప్రాథమిక కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తదితరులతో కలిసి నగరంలోని సాయిబాబా గుడి సమీపంలో గల రైతు బజార్ వద్ద స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అందరిచేత 'స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ' చేయించారు.ఇంధన పొదుపుపై సందేశం మంత్రి కొల్లు రవీంద్ర, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తదితరులు ఈ కార్యక్రమానికి సైకిళ్లపై వచ్చి ఇంధన పొదుపు ప్రాముఖ్యతను చాటారు.స్వచ్ఛ ఆయుధాలతో పారిశుధ్యం సాయిబాబా గుడి నుంచి రైతు బజార్ వరకు ప్రధాన రహదారులను ప్రత్యేకంగా రూపొం దించిన స్వచ్ఛ ఆయుధాలతో మంత్రి, అధికా రులు స్వయంగా శుభ్రం చేశారు.ఆప్రాన్ల పంపిణీ పారిశుధ్య కార్మికుల సేవలను అభినం దిస్తూ వారికి మంత్రి చేతుల మీదుగా ఆప్రాన్ దుస్తులను పంపిణీ చేశారు.వచ్చే ఆదివారం మంగినపూడి బీచ్ క్లీనింగ్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వచ్చే ఆదివారం మంగినపూడి బీచ్ వద్ద భారీ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు.ప్రతి శనివారం కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు.మంత్రి కొల్లు రవీంద్ర కీలక





వ్యాఖ్యలురాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారాన్ని 'చెత్తను పారద్రోలుదాం' కార్యక్రమంగా నిర్వహిస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు గారు స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు.

రైతు బజార్లలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉంది, అక్కడ మార్పు రావాలి. రోడ్లపై పడేసే కొబ్బరి బొండాలు, వ్యర్థాల వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వస్తున్నాయి. 30 ఏళ్ల క్రితమే 'క్లీన్ అండ్ గ్రీన్' ప్రారంభించిన సీఎం దూరదృష్టిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఉత్పత్తి నిలిపివేస్తేనే ప్లాస్టిక్ కంట్రోల్: కొనకళ్ళ నారాయణరావుఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల న్నారు. "చాలా కాలంగా ప్లాస్టిక్ నిషేధం పై చర్చ జరుగుతున్నా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ప్లాస్టిక్ ఉత్పత్తులను నియంత్రించాలంటే ఆ పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. మార్కెట్‌లో వాడకం తగ్గాలంటే ఉత్పత్తి స్థాయిలోనే నియంత్రణ ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు.ప్లాస్టిక్ తింటే క్యాన్సర్ వస్తుంది: జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే ఆరోగ్య నష్టాలను వివరించారు. "మైక్రో ప్లాస్టిక్స్ ఆహార పదార్థాలలో చేరి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇవి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్నాయి. తక్కువ జీఎస్ఎమ్ (GSM) కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలి. ఎక్కడైతే 'బ్లాక్ స్పాట్స్' (చెత్త కుప్పలు) ఉన్నాయో వాటిని 'గ్రీన్ స్పాట్స్'గా మార్చే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది" అని వెల్లడించారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్ర మంలో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, కలెక్టరేట్ ఏఓ రాధిక, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణి కుమార్, కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, తలారి సోమశేఖర్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తిగత బాధ్యతతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం : గోపు సత్యనారాయణ

**కానూరులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర.. పారిశుధ్య పనుల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**గ్రామస్థులతో కలిసి చెత్తాచెదారం తొలగింపు.. స్వచ్ఛ ప్రతిజ్ఞ**




మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను గుర్తించి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో శనివారం నిర్వహించాల్సిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం మండలం కానూ రు గ్రామములో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ స్వయముగా పాల్గొని గ్రామస్థులతో కలిసి చిన్న కానూరు గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు. రహదారులపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు.ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చాలి ప్రభు త్వం ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రజలంతా సమన్వయంతో పనిచేసి కానూరును ప్లాస్టిక్ రహిత గ్రామముగా తీర్చిదిద్దాలని కోరారు.పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత ఇళ్లలో చేరే పొడి చెత్త, తడి చెత్తలను విడివిడిగా సేకరించి అందించాలన్నారు. ప్రతి ఇంటిని మరియు మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై గ్రామస్థుల్లో చైతన్యం నింపుతూ అందరి సమక్షం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులుఈ పారి శుధ్య బృహత్తర కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, వీఆర్ఓ సుబ్బయ్యదాస్, దివి మహేష్, పీత రాము, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మరీదు రాఘవ, కమ్మగట్టి అశోక్, బోట్ల సాయి, ఆముదలపల్లి భాస్కర్ రావు, వంకా రాం బాబు, స్వచ్ఛ గ్రామ సిబ్బంది, ఏఎన్ఎమ్, హెల్త్ సి బ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, బుక్ కీపర్స్, గోకపై విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



